రైతులందరికీ రుణమాఫీ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి

నారాయణఖేడ్, ఆగస్టు 20: ప్రతిపక్షాలు చెబుతున్నట్టు 40 శాతం మంది రైతులకే రుణమాఫీ జరిగిందనే సవాల్‌ను స్వీకరిస్తూ రుణమాఫీ కాని రైతులందరికీ రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కొన్ని సాంకేతిక కారణాలతో కొంత మందికి రుణమాఫీ కాలేదని, లోపాలను సవరించి రుణమాఫీ చేస్తామన్నారు. రైతులు అపోహలకు గురై అధైర్యపడోద్దన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకూ రుణమాఫీ చేయాలి

అందోల్, ఆగస్టు 20: ప్రభుత్వం అమలు చేస్తున్న పంట రుణమాఫీ పథకంలో ప్రభుత్వ ఉద్యోగులను చేర్చకపోవడం సరైంది కాదనీ టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నాసర్‌పటేల్ అన్నారు. మంగళవారం జోగిపేటలో మాట్లాడుతూ ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి పట్టాపాస్‌బుక్కు ఉన్న ప్రతీ రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారని, ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు, ఐటీ కట్టే వారికి రుణమాఫీ వర్తించదని చెప్పడం రైతులను మోసం చేయడమేనన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కేవలం జీతంపైనే జీవితాలు గడువవని.. ఎంతో కొంత భూమి ఉండి వ్యవసాయం చేస్తేనే పిల్లల చదువులు, గృహ రుణలు, ఇతర నెలవారి చెల్లింపులు చేసుకోగలుగుతారని చెప్పారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

అమీన్‌పూర్ ఆగస్టు 20: మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు రూ.32 లక్షల విలువైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అమీన్‌పూర్ మన్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డితో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, తహసీల్దార్ రాధ, అమీన్‌పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, మంజుల ప్రమోద్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు యూనుస్, నాయకులు దాసుయాదవ్, చంద్రశేఖర్, లింగం గౌడ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కాలుష్య వ్యర్థాలు తాగి రెండు బర్రెలు మృతి

జిన్నారం, ఆగస్టు 20: గడ్డపోతారం పంచాయతీ కిష్టయ్యపల్లికి చెందిన బసెట్టి సాయికి చెందిన రెండు బర్రెలు మంగళవారం కాలుష్య వ్యర్థాలు తాగి మృతి చెందాయి. బాధితుడితో కలిసి రైతులు, గ్రామస్తులు మృతి చెందిన బర్రెను అయ్యమ్మ చెరువు కట్టపై వేసి ధర్నా చేశారు. కాలుష్య వ్యర్థాలు తాగి మృతి చెందిన బర్రెలతో తాను చాలా నష్టపోయానని తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు గంటపాటు ఆందోళన చేశారు. మృతి చెందిన బర్రెల విలువ సుమారు రూ.2లక్షల వరకు ఉంటుందన్నారు.

గంబూషియా చేపలతో దోమల నివారణ

న్యాల్‌కల్, ఆగస్టు 20: గంబూషియా చేపలతో దోమల లార్వాను నివారించవచ్చని, వ్యాధులను అరికట్టవచ్చని మండల అభివృద్ధి అధికారి సురేశ్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గంబూషియా చేపల పిల్లలను గ్రామ పంచాయతీల సిబ్బందికి పంపిణీ చేశారు. మురుగు నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో గంబూషియా చేపలను వదలాలన్నారు.

యువకుడి అదృశ్యం

బొర్ర ప్రసాద్

చౌటకూర్, ఆగస్టు 20: మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన బొర్ర ప్రసాద్ (20) అదృశ్యమయ్యాడు. సంగారెడ్డి కొత్త బస్టాండు ఎదురుగా ఉన్న బాలాజీ క్లినిక్‌లో ప్రసాద్ వార్డు బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఎప్పటిలాగే విధులకు హాజరయ్యేందుకు ఈ నెల 18వ తేదీన ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని తల్లి శాంతమ్మ పోలీసులకు తెలిపింది. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే 08455-276333, 87126 56718 నంబర్లకు సమాచారం అందించాలని పట్టణ సీఐ భాస్కర్ కోరారు.

నేడు దాశరథి జయంతి

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 20: తెలంగాణ సాహిత్య అకాడమీ, తారా ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో బుధవారం మహా కవి దాశరథి కృష్ణమాచార్య శత జయంతి వేడుకలను నిర్వహించనున్నట్టు తారా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. 'దాశరథి జీవిత సాహిత్యం' అనే అంశంపై నిర్వహించనున్న సభకు సినీ గేయ రచయిత, కవి డాక్టర్ సుద్దాల అశోక్ తేజ హాజరుకానున్నారని పేర్కొన్నారు.

దంచికొట్టిన వాన

రామచంద్రాపురం: మ్యాక్‌సొసైటీలో రోడ్డుపై నిలిచిన వర్షపునీరు

జిన్నారంలో కురుస్తున్న వర్షం

జిన్నారం, ఆగస్టు 20: జిన్నారం మండల వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఆరు గంటల నుంచి ఏడు గంటల వరకు గంటపాటు ఎడతెరిపి లేకుండా పడింది. పగలంతా ఎండా, వేడితో ఉక్కపోతాగా ఉన్న వాతావరణం సాయంత్రానికి చల్లబడింది. చీకటి కమ్ముకొని వర్షం ప్రారంభమైంది. గంటపాటు కురిసిన వర్షంతో జనజీవనం స్తంభించింది. రోడ్లపై ప్రయాణించే వారు ఎక్కడికక్కడే ఆగిపోయి వర్షం తగ్గిన తర్వాత పయణమయ్యారు.

రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

రామచంద్రాపురం, ఆగస్టు 20: భారతీ నగర్ డివిజన్‌లోని మ్యాక్‌సొసైటీలో సోమవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్డుపై మోకాళ్ల లోతు నీరు నిలవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాపు నీరు సాఫీగా వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో రోడ్డుపైనే వర్షపు నీరు నిలువడంతో ఉద్యోగులు, విద్యార్థులు, స్థానికుల ప్రయాణాలకు ఆటంకంగా మారింది. రోడ్డుకి పక్కనే ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ ప్రహరీ నిర్మాణం చేపట్టడంతో వర్షపు నీరు బయటకు వెళ్లలేని పరిస్థితి ఉంది. ఈ విషయంపై ఇప్పటికే పలుమార్లు కాలనీ సొసైటీకి, భెల్ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లినా సమస్య పరిష్కారం కావడంలేదని, వెంటనే కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి స్పందించి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ట్రిపుల్‌ఆర్ భూముల పరిశీలన

కొండాపూర్, ఆగస్టు 20: మండల పరిధిలోని గిర్మాపూర్‌లో రీజినల్ రింగ్ రోడ్డు భూములను అదనపు కలెక్టర్ మాధురి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణానికి సహకరించాలని రైతులను కోరారు. మల్కాపూర్ ఆయకట్టు కింద తాతల నాటి నుంచి రెండు పంటలు పండే భూములను లాక్కోవద్దని, తాము భూములను ఇవ్వమని రైతులు తేల్చిచెప్పారు. ఇరిగేషన్ భూముల నుంచి రోడ్డు ఎలా వేస్తారని అధికారులను రైతు సంఘాల నేతలు ప్రశ్నించారు. ఏమైనా అభ్యంతరాలుంటే తమకు చెప్పాలని అధికారులు కోరగా

రైతుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ మాధురి

తాము భూములు ఇచ్చేది లేదంటూ తీర్మానం చేసి అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్లు సరస్వతి, అనిత, రైతు సంఘాల నాయకులు జయరాజ్, మాజీ సర్పంచ్ మల్లేశం, రైతులు సేతు, రత్నం, రమేశ్, రాములు, ప్రతాప్, యాదగిరి ఉన్నారు.

ముప్పా సంస్థపై ఫిర్యాదు చేస్తాం

రామచంద్రాపురం, ఆగస్టు 20: ఓ నిర్మాణ సంస్థ వరద కాల్వలో నిర్మాణం చేపట్టడంతో పక్కనే ఉన్న ఓ రైతు పొలంలోకి వర్షపు నీరు వచ్చి చేరుతున్నది. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్‌నగర్ నుంచి తెల్లాపూర్ చెలికుంటలోకి వర్షపునీరు వచ్చే వరద కాల్వను ఆక్రమిస్తూ ముప్పా అనే నిర్మాణ సంస్థ నిర్మాణాలను చేపట్టింది. సదరు నిర్మాణ సంస్థ చెక్‌డ్యాంని సైతం వెంచర్‌లో కలుపుకున్నదని బీఆర్ఎస్ నేత నర్సింహులు ఆరోపించారు. మంగళవారం ముప్పా సంస్థ ఆక్రమించిన వరద కాల్వ ఫొటోలు, వీడియోలను ప్రదర్శించారు. తెల్లాపూర్ పరిధిలో

చెలికుంట వరద కాల్వ వద్ద బీఆర్ఎస్ నేత నర్సింహులు, పక్కన రైతు

చెరువులు, కుంటల్లో జరిగిన నిర్మాణాలపై హైడ్రా దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. అధికారులు ముప్పా సంస్థపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సీజనల్ వ్యాధులతో తస్మాత్ జాగ్రత్త

అమీన్‌పూర్ ఆగస్టు 20: వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సీజనల్ వ్యాధులపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం నుంచి సీజనల్ వ్యాధులపై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్షిత మంచి నీటిని మాత్రమే తీసుకోవాలని, జ్వరం వస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఆర్ ఓ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ రాధిక, కుశీక్, 23వ వార్డ్ కౌన్సిలర్ ఎండీ జహంగీర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ అంజన్‌కుమార్ ఉన్నారు.

బస్సుల కోసం పడిగాపులు

హత్నూర, ఆగస్టు 20: రాఖీ పండుగను పురస్కరించుకొని బస్సులు సరిపడాలేక ఆయా గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మంగళవారం

దౌల్తాబాద్ బస్టేజీ వద్దకు చేరుకున్న ప్రయాణికుల సంఖ్యకు సరిపోను బస్సులు లేకపోవడంతో గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చిందని ప్రయాణికులు వాపోయారు. బస్సుల సంఖ్య తక్కువగా ఉండటంతో కిక్కిరిసిన ప్రయాణికులతో ప్రయాణం చేయాల్సి వస్తున్నదని, దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించినప్పటికీ సరిపడా బస్సులు ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులు తప్పడంలేదన్నారు. ప్రభుత్వం స్పందించి బస్సుల సంఖ్యను పెంచాలని కోరారు.

ఘనంగా బాల్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

బొల్లారం, ఆగస్టు 20: బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, జిన్నారం మాజీ జడ్పీటీసీ కోలన్ బాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు మంగళవారం బొల్లారంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీలోని ప్రధాన కూడలితో పాటు పలు కాలనీల్లో కేక్ కట్ చేసి పేదలకు పంపిణీ చేశారు. బాలాజీనగర్‌లో అభిమానులు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివచ్చి బాల్‌రెడ్డిని గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ

మాజీ జెడ్పిటిసి బాల్‌రెడ్డిని సన్మానిస్తున్న అభిమానులు

ఎంపీపీ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు బీరప్ప యాదవ్, సతీశ్, నాయకులు నరేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు యాదగిరి గౌడ్, రత్నం పాల్గొన్నారు.

నింధితులను కఠినంగా శిక్షించాలి

క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, ఉద్యోగులు

కంది, ఆగస్టు 20: కోల్‌కతాలో ట్రైనీ వైద్యురాలిపై జరిగిన హత్యాచారాన్ని ఖండిస్తూ నింధితులను కఠినంగా శిక్షించాలని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలోని అన్ని యూనియన్ల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కంది మండలం ఎద్దుమైలారంలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. జరిగిన ఘటనపై ఉద్యోగులు క్యాండిల్ వెలిగించి సంఘీభావం తెలిపి శ్రద్ధాంజలి ఘటించారు. సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులకు శిక్ష పడేలా ప్రభుత్వాలు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బాల నర్సయ్య, ఈశ్వరయ్య, శ్రీధర్, పవన్ పాల్గొన్నారు.

తాహెర్కాన్ పేటలో చోరీ

హత్నూర, ఆగస్టు 20: ఇంటికివేసిన తాళం పగులగొట్టి నగదు, బంగారు నగలు అపహరించుకుపోయిన ఘటన హత్నూర మండలం తాహెర్కాన్‌పేటలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. గ్రామానికిచెందిన వంజరి ఆంజనేయులు తన ఇంటికి తాళంవేసి సోమవారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి అచ్చంపేటకు వెళ్లాడు. దీంతో అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. ఇంట్లోని బీరువాలో దాచిన 15 తులాల బంగారు ఆభరణాలు, 20 తులాల వెండి పట్టగొలుసులు, రూ.80వేల నగదు దోచుకెళ్లారు. మంగళవారం ఉదయం వచ్చిన ఆంజనేయులు ఇంట్లోకి వెళ్లిచూడగా బట్టలు చిందరవందరగా పడేసివుండటంతోపాటు బంగారం, వెండి, నగదు దోచుకెళ్లినట్లు తెలుసుకొని హత్నూర పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో జిన్నారం సీఐ సుధీర్‌కుమార్, హత్నూర ఎస్ఐ సుభాష్, క్లూస్‌టీం అధికారి చిట్టిబాబుతోపాటు సిబ్బంది ఘటన స్థలంవద్దకు చేరుకొని ఆధారాలు సేకరించారు. బాధితుడి పిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు ముమ్మరం చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా వారం రోజుల్లో రెండు ద్విచక్ర వాహనాల అపహరణతోపాటు ఇంటిని దోపిడీ చేయడంతో గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు.

జహీరాబాద్ రైల్వే స్టేషన్ పనుల పరిశీలన

కోహీర్, ఆగస్టు 20: జహీరాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో రూ.25కోట్ల వ్యయంతో చేపట్టిన అమృత్ రైల్వే స్టేషన్ పనులను దక్షిణ మధ్య రైల్వే సభ్యుడు కాశీనాథ్ మంగళవారం పరిశీలించారు. రైల్వే స్టేషన్ మేనేజర్ మాధవకృష్ణను పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే పూర్తి చేయించాలన్నారు. కార్యక్రమంలో రైల్వే అధికారులు, సిబ్బంది ఉన్నారు.

డెంగీపై అవగాహన

అందోల్, ఆగస్టు 20: కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిధిలోని రంసాన్‌పల్లిలో పౌర సంబధాల శాఖ అధికారి పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఆధ్వర్యంలో డెంగీని వారణపై అవగాహన కల్పించారని ఎంపీవో అశోక్‌కుమార్ తెలిపారు. ఆట, పాటల రూపంలో దోమల విజృంభనతో వచ్చే వ్యాధులపై వివరించారని చెప్పారు.

క్రికెట్‌లో విద్యార్థి ప్రతిభ

సంపత్

జిన్నారం, ఆగస్టు 20: జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామానికి చెందిన సంపత్ అండర్-16 క్రికెట్‌లో సత్తా చాటాడు. గాగిల్లాపూర్‌లోని ఎన్ఎస్‌కేకే కళాశాలలో సీఈసీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘట్‌కేసర్‌లో నిర్వహించిన అండర్ 16 క్రికెట్ పోటీలో మెదక్‌జిల్లా జట్టు నుంచి సంపత్ పాల్గొన్నాడు. 91 బంతుల్లో 158 పరగులు చేశాడు. 22 ఫోర్లు, రెండు సిక్సులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సంపత్‌ను ఎన్ఎస్‌కేకే కళాశాల సెక్రటరీ బాబు ఉన్నిన్ని, చైర్మన్ తంపాన్, ప్రిన్సిపాల్ సూర్యాచారి అభినందించారు.

ఉపాధ్యాయుడి సస్పెన్షన్

హత్నూర, ఆగస్టు 20: విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు వేస్తూ మంగళవారం డీఈవో వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీచేశారు. హత్నూర ఐటీఐ కాలనీలోని ఎంపీపీఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు రాములు మంగళవారం ఉదయం 11.30 గంటలకు కూడా పాఠశాల తెరవకుండా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడి నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండా పాఠశాలకు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. దీంతో విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయుడు రాములును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ

మంత్రి దామోదర రాజనర్సింహ

కోహీర్, ఆగస్టు 20: విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని ఏరియా దవాఖానలో డయాలసిస్ రోగుల కోసం అదనంగా ఐదు బెడ్లను ప్రారంభించారు. అనంతరం సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి సన్మాన సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి ఒక నర్సింగ్ కళాశాలను నిర్మించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని చెప్పారు. జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికలను త్వరలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైల్వే బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయించాలని,

వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న మంత్రి దామోదర

నిమ్జ్‌లో భూములు కోల్పోయే రైతుల కుటుంబాల యువకులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీ సురేశ్‌కుమార్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు నిర్మలాజగ్గారెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, కండెం నర్సింహులు, రామలింగారెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఉజ్వల్‌రెడ్డి, హనుమంతరావు పాటిల్, భాస్కర్‌రెడ్డి, తన్వీర్ పాల్గొన్నారు.

ఐదు రోజులు అప్రమత్తంగా ఉండాలి

రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్‌రెడ్డి

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 20: భారీ వర్షాల నేపథ్యంలో వచ్చే ఐదు రోజులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కలెక్టర్లకు సూచించారు. మంగళవారం ఖమ్మం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ భారీ వర్షాలను ఎదుర్కొనేలా క్షేత్ర స్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. సాధారణ జన జీవనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాలకు ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా చూడాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ధరణి సమస్యలను పరిష్కరించేందుకు సీసీఎల్ఏ వైబ్‌సైట్‌లలో సూచనలు, సలహాలను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, డీఆర్వో పద్మజా రాణి, జెడ్పీ సీఈవో జానకీరామ్, డీపీవో సాయిబాబా పాల్గొన్నారు.

నిబంధనల మేరకు ఆమోదించాలి

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 20: ఎల్‌ఆర్ఎస్‌ను పరిశీలించి అర్హత గల దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల మేరకు ఆమోదించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం సంగారెడ్డి మండలం ఫసల్వాదీలో ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించారు. పెండింగ్ దరఖాస్తులపై ఆరా తీశారు. ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులను వేగవంతం చేయాలన్నారు. అప్లోడ్ చేయని డాక్యుమెంట్లను అప్లోడ్ చేయాలన్నారు.

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి, టీజీఐసీసీ చైర్ పర్సన్ నిర్మలా జెగ్గారెడ్డి తదితరులు

వంద భావాలను పలికించేదే చిత్రం

సంగారెడ్డి, ఆగస్టు 20: సమాజంలో జరుగుతున్న పరిణామాలను ఒక్క ఫొటో ప్రతిబింబిస్తుందని, ఫొటో అనేది ఒక సున్నితమైన అంశమని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఫొటోగ్రాఫర్లను టీఎన్జీవోస్ అధ్యక్షుడు జావిద్‌అలీ

ఫొటోగ్రాఫర్ సంతోష్‌కు మిఠాయి తినిపిస్తున్న జావిద్ అలీ

శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు కసిని శ్రీకాంత్, ఉపాధ్యాక్షుడు విజయ్ కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అందోల్, ఆగస్టు 20: పండుగపూట విషాధం నెలకొంది. కారులో భార్య, కొడుకుతో కలిసి రాఖీ కట్టేందుకు వెళ్తుండగా కారు డివైడర్‌ను ఢీ కొట్టి బోల్తా పడింది. ఈ ఘటన కారులో ప్రయాణిస్తున్న వారు తీవ్ర గాయాలపాలయ్యారు. వారిని దవాఖానాకు తరలిస్తుడగా భర్త అభిలాశ్(35) మృతి చెందగా భార్య సిందుజా, కొడుకు రియాన్ గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటన జోగిపేట ఆర్టీసీ బస్టాప్ ఎదుట సోమవారం అర్ధరాత్రి జరిగింది. జోగిపేట ఎస్సై పాండు తెలిపిన వివరాల ప్రకారం.. జోగిపేటకు చెందిన సారా వెంకటేశం కూతురు సిందుజ, హైదరాబాద్‌కు చెందిన అభిలాశ్‌కు ఐదేండ్ల క్రితం వివాహం జరిగింది. సోమవారం రాఖీ పౌర్ణమి కావడంతో రాత్రి సమయంలో భార్య, కుమారుడితో కలిసి కారులో జోగిపేటకు బయలుదేరారు. వారు ప్రయాణిస్తున్న కారు బస్టాప్ ముందుకు రాగానే అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తాపడడంతో ముగ్గురికీ గాయాలయ్యాయి. వారిని దవాఖానాకు తరలిస్తుండగా అభిలాశ్ మృతి చెందాడు. మరో రెండు నిమిషాల్లో వారు ఇంటికి చేరుకునే లోపు ఈ ప్రమాదం జరగడంతో వారి కుటుంబంలో విషాదం నెలకొంది. భార్య సిందుజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదంలో రోడ్డుపై డివైడర్, లైట్ స్తంభం పడిపోయాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా అధికారులు రోడ్డుపై అంతా క్లియర్ చేశారు.

PUBLIC NOTICE

It is hereby informed to all the General Public that my client **M/s. EMNAR PHARMA PRIVATE LIMITED** represented by its Director **SRI VAMSHIDHAR REDDY KALLEM** had entered into Six Agreement of Sales all Dated 14.08.2024 to purchase **(1)** Land admeasuring Ac.1.08 Gts in forming part of Sy.No.333VUU, situated at Turkalakhanapur Village, Hatnoora Mandal, Sanga Reddy District and bounded on North: Land of Pala Anjaneyulu and others, South: Land of Pothagoni Srinivas Goud, East: Sy.No.456 of Turkalkhanapur Village and West: Sy.No.33 of Malkapur Village with **SMT POTHAGONI KAMALAMMA, (2)** Land admeasuring Ac.0.16 Gts in forming part of Sy.No.333VU1, situated at Turkalakhanapur Village, Hatnoora Mandal, Sanga Reddy District and bounded on North: Land of Potagoni Bikshapathi @ Kalal Bikshpathi, South: Land of Pothagoni Bikshapathi Goud, East: Sy.No.456 of Turkalkhanapur Village and West: Land of Pothagoni Dasharath Goud with **SMT POTHAGONI RAJANI (3)** Land admeasuring Ac.1.08 Gts in forming part of Sy.No.333EE, situated at Turkalakhanapur Village, Hatnoora Mandal, Sanga Reddy District and bounded on North: Land of Pothagouni Rajani, P.Dasarath, P.Suresh South: Land of Emnar Pharma Private Limited, East: Sy.No.456 of Turkalkhanapur Village and West: Sy.No.33 of Malkapur Village with **SRI POTHAGOUNI BIKSHAPATHI GOUD (4)** Land admeasuring Ac.0.32 Gts in forming part of Sy.No.333a/1/1/1, situated at Turkalakhanapur Village, Hatnoora Mandal, Sanga Reddy District and bounded on North: Land of Pothagoni Srinivas Goud, South: Land of Pothagoni Rajani, P.Dasarath and P.Suresh, East: Sy.No.456 of Turkalkhanapur Village and West: Sy.No.33 of Malkapur Village with **SRI POTHAGOUNI BIKSHAPATHI GOUD @ KALALI BIKSHAPATHI, (5)** Land admeasuring Ac.0.16 Gts in forming part of Sy.No.333VU/2, situated at Turkalakhanapur Village, Hatnoora Mandal, Sanga Reddy District and bounded on North: Land of Potagoni Bikshapathi @ Kalal Bikshapathi, South: Land of Pothagoni Bikshapathi Goud, East: Land of Dasarath Goud and West: Sy.No. 33 of Malkapur Village with **SRI POTHAGONI SURESH GOUD and (6)** Land admeasuring Ac.1.11 Gts in forming part of Sy.No. 333AA/1, situated at Turkalakhanapur Village, Hatnoora Mandal, Sanga Reddy District and bounded on North: Land of Pothagoni Veera Goud and his legal heirs, South: Land of Pothagoni Srinivas Goud, East: Sy.No.456 of Turkalkhanapur Village and West: Sy.No.33 of Malkapur Village with **SRI POTHAGONI SRINIVAS @